రాయలసీమలో రగిలే హత్యా రాజకీయాలు

## దసరా కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ

# సమిధ

**వియోగి**

"ఢాం అని పెద్ద శబ్దం అయింది.

బాంబు ప్రేలినట్టు దుమ్ము పైకి లేచింది.

జీపు రకరకాల విన్యాసాలు చేసి కొంచెం ముందుకొచ్చి ఆగింది. వీరభద్రుడు డ్రైవర్‌కేసి కోపంగా చూశాడు.

"పంచరయింది దొరా! చిటికెలో టైరు మారుస్తాను" భయం భయంగా చెప్పాడు.

"కానీరా ఎదవ! బయలుదేరే ముందు అన్నీ చెక్ చేసుకోవాలని తెలీదు" కోపంగా అరిచాడు వీరభద్రుడు.

"చిత్తం! తప్పయిపోయింది" వినయంగా భయంగా చెప్పాడు.

అందరూ జీపులోంచి దిగారు కిందకి. వీరభద్రుడు రోడ్డు వార ఓ చెట్టు నీడన నిల్చున్నాడు. అతనికి చెరొక పక్క ఇద్దరిద్దరు గన్‌మెన్‌లు నిల్చున్నారు, జాగ్రత్తగా పరిసరాలను గమనిస్తూ. ఇంకో ఇద్దరు కండలు తిరిగిన కుర్రాళ్ళు కొంచెం దూరంగా రోడ్డును పరిశీలిస్తున్నారు.

"చిన్న దొరా! ఈ జీపు పాతదై పోయింది-మార్చేయాలా-" చేతులు పట్టుకుని చెప్పాడు మద్దిలేటి.

"ఛస్! నువ్వు ముసిలాడైపోలా- నిన్ను మార్చెయ్యాలా?" .వీరభద్రుడు రౌద్రంగా అన్నాడు.

మద్దిలేటి గొంతుల్లో పచ్చివెలక్కాయ పడింది. చిన్న దొర పెద్దదొర లెక్క కాదు- కోపిష్ఠి!

కోర్టులో సాక్ష్యం చెప్పాలా ఈ రోజు. ఓ మర్డర్ కేసులో చిన్నదొర మీద కేసు బనాయించారు నారాయణప్ప వాళ్ళు. దాంలోంచి బయటపడ్డం కష్టంగా ఉంది. ఈసారి ఎలక్షన్లలో నారాయణప్ప వాళ్ళ పార్టీ గెల్చింది. వాళ్ళ నాయకుడికి మంత్రి పదవి కూడా వచ్చింది అందుకని అందినవాళ్ళమీద అందినట్టు కేసులు బనాయించేస్తున్నారు. తమవైపు నాయకుడు ఆరోగ్యం బాగోలేక ఢిల్లీలో విశ్రాంతి తీసుకుంటున్నాడు- ఆలోచిస్తున్నాడు మద్దిలేటి.

"దొరా! మన లాయర్ని మార్చేసేయాలి దొరా! ప్రతి కేసూ ఇంత కాలం లాగుతున్నాడు" మద్దిలేటి అన్నాడు.

"నీ మొహం! వాడుండబట్టే మనం ఈ మాత్రం ఉన్నాం- లేకపోతే ఎప్పుడో మిమ్మల్నందర్నీ బొక్కలో తోసేవాళ్ళు. రేయ్- తొందరగా కానియ్యండ్రా!". గదమాయించాడు.

"దిక్కులు చూస్తారేం- టైరెయ్యండహె!" మద్దిలేటి హుంకరించాడు. చిన్నదొరకు అతను ముఖ్య అనుయాయుడు. పెద్దదొర పెద్దయిపోయి- ఈ ముఠాతగాదాల్లో బహిరంగంగా బయటకు రాకుండా తెరవెనుకే ఉండిపోయాడు. మద్దిలేటి తాత పెద్ద దొర తాత దగ్గర ముఠానాయకుడుగా ఉన్నాడు. మద్దిలేటి తండ్రి పెద్దదొర తండ్రి దగ్గర పెద్దదొర దగ్గర- కుడి చెయ్యిగా మసిలాడు. ఇప్పుడితను!

బాంబు విసరడంలో అందె వేసిన చెయ్యి. గురిచూసి ఎవరి తల ఎగురగొట్టాలో వాళ్ళ మీదే పడేట్లు బాంబు విసురుతాడు మద్దిలేటి. అనవసరంగా అమాయకుల ప్రాణాలు తీయడం ఎవరికీ ఇష్టముండదు. దెబ్బకు దెబ్బ! నారాయణప్ప మనుషులు ఖతం.కావాలి! ఇప్పటికతను ఓ పాతిక మందిని ఈ లోకం నుండి తప్పించాడు.

ఆ మాటకొస్తే ప్రతీకారం తీర్చుకోవడంలో ఈ ఏడాదికి కొంచెం వెనుకబడ్డారు. వాళ్ళిప్పటికి- తమ మనుషుల్ని ఓ పదిమందిని లేపేశారు. ఎంత ప్రయత్నించినా తాము ఓ ఐదు మందిని పైకి పంపగలిగారు వాళ్ళవైపు వాళ్ళని. అందుకే సమయం కోసం వేట కుక్కల్లా కాచుకొనున్నారు.

ఈ కక్షలు ఎలా మొదలయ్యాయో సంపూర్ణంగా తెలీదు మద్దిలేటికి. అతనికి తెల్సిందల్లా నారాయణప్ప వంశీకులకి-- వీరభద్రుడి వంశీకులకి అనువంశికంగా ముఠా కక్షలు- కార్పణ్యాలు ఉన్నాయని.

ఇరువురి వంశీకులు రాజకీయాల్లో తలపండిన వాళ్ళే! ఉన్నత పదవులు నిర్వహించినవాళ్ళే! మంత్రులకు కొమ్ము కాసేవాళ్ళే! తాతలనాటి మనస్పర్థలు- వైషమ్యాలు-తరాలు గడిచినా అంతరాలు మటుకు తగ్గకుండా అలానే ఉన్నాయి.

ఎవరిపాటికి వారు తమ రాజ్యాన్ని విస్తరిల్లచేస్తూ ఉంటారు. చుట్టు పక్కలున్న ప్రతి ఊరులో తమ అధిపత్యం కోసం- పట్టుకోసం పెనుగులాడుతూ ఉంటారు అనుక్షణం.

సారా వేలం పాట పాడడం- సారాయి డిపోలను నడపడం- వగైరా పనులన్నీ చేస్తూ ఉంటారు.

అవసరమైతే డబ్బును సారా ఏర్లుగా పారిస్తూ ఉంటారు.

ఎలక్షన్లప్పుడే కాకుండా ఎప్పుడూ ఆ ఊళ్ళో అగ్గిమీద గుగ్గిలంలా కుతకుతలాడుతూంటాయి. ఒక వర్గం వారు ఇంకో వర్గం వారితో కలిసిమెలసి ఉండటంకాని- సంబంధాలు పెట్టుకోవడం కాని చేయరు.

ముఠా కక్షల్లో ఓ మాదిరి చురుకుగా పాల్గొనే మనుషులు ఎప్పుడూ ఒంటరిగా పోరు- నలుగురన్న జట్టుగా పోతుంటారు. ఇంక దొరలు కదిలారా- వారి వెనుక ముందు వారి సొంత సైన్యం ఉండాలి. సుశిక్షితులైన అనుచరులు కత్తులు- తుపాకులు-బాంబులు ధరించి వెంట వస్తూంటారు. ముందుగా వార్త పసికడితే ఇంక లారీలకు లారీలు సైన్యం సిద్ధమవుతుంది గంటల్లో.

రోడ్డుమీద జీపులు ఆర్భాటం చేసుకుంటూ పోతూంటే ఆ దృశ్యం చూసిన సామాన్య మానవులకి తాము ఏ దేశంలో ఉన్నామో గుర్తు రాదు. ఏ అమెరికన్ కౌబాయ్ గ్రామంలోనో ఉన్నట్లు ఉంటుంది. క్రైం పిక్చర్ కళ్ళ ముందు జరుగుతున్నట్లు అనిపిస్తుంది.

"దొరా! ఏదో జీప్ వస్తున్నది. మీరు దాక్కోండి" భీమన్న పరుగెత్తుకుంటూ వచ్చి చెప్పాడు.

వీరభద్రుడు ఓ పెద్ద చెట్టు చాటుకు వెళ్ళాడు. అనుచరుల చేతుల్లో తుపాకీలు పైకి లేస్తున్నాయి. మద్దిలేటి రెండు బాంబులు తీసి రెడీగా పట్టుకున్నాడు. దూరంగా దుమ్ము చిల్చుకుంటూ ఓ జీవు మలుపు తిరుగుతున్నది. సాధారణంగా ఆ ఊళ్ళలో జీపులు వస్తున్నాయంటే- ముఠా వ్యక్తులు వస్తున్నట్లే లెక్క!

ఆ జీవు ఎవరిదైంది అర్థం కావడం లేదు.

కాని అస్పష్టంగా దానిలోని మంది... పైకి లేచిన తుపాకులు కనిపిస్తున్నాయి.

"రేయ్! నాయళ్ళి వేసేయ్యండి" వీరభద్రుడు అరిచాడు. నారాయణప్ప మనుమల జీవు లాగుంది అని అనుమానించి అందరూ సిద్ధంగా ఉన్నారు. జీవు దగ్గరవుతున్నది.

జీవు దూరంగా ఆగింది. రివర్స్ చేసుకు పోబోతున్నది.

"వాడు నారాయణప్ప మనిషే!" అరిచాడు సాంబు ఒకడ్ని గుర్తుపట్టి.

"ఇంకేం- వేసెయ్యండి" వీరభద్రుడు అరిచాడు.

ధాం ధాం ధాం అంటూ తుపాకులు ప్రేలాయి.

జీవు రివర్సు అవుతున్నది.

ధాం ధాం ధాం అంటూ అట్నించి కాల్పులు.

వీరభద్రుడు తుపాకీ అందుకుని కాల్చాడు.

అట్నించి తూటాలు వస్తున్నాయి. హోరు గాలి... ధుమ్ముధూళి!

దుమ్ములో ఏదీ స్పష్టంగా కనపడ్డంలేదు. అట్నించి రెండు ఇట్నించి రెండు బాంబులు రోడ్డు మధ్యలో పడి పెద్ద శబ్దం చేస్తూ ప్రేలాయి.

దుమ్ము ధూళి ఆ ప్రదేశం అంమతా ఆవరించింది.

మద్దిలేటి చెట్ల చాటుకు దాక్కున్నాడు.

జీవు పూర్తిగా రివర్సయి వెనక్కి తిరిగి పోబోయింది. అంతే! మద్దిలేటి గురిచూసి జీవు మీద బాంబ్ వేశాడు. ధాం! అని పేలింది. జీవులోంచి కొందరు ఎగిరి పడ్డారు.

మద్దిలేటి గర్వంగా మీసాలు మెలేశాడు.

వీరభద్రుడొచ్చి అతని భుజం తట్టాడు.

జీవులోంచి కొందరు దూకి పారిపోయారు. జీవు బోర్లా పడింది. జీవులో ఇంకా కొందరున్నట్లున్నారు మూలుగులు విన్పిస్తున్నాయి.


మద్దిలేటి- వీరభద్రుడు జీవు దగ్గరికొచ్చారు. ఎవరో ఒక యువకుడు- ఒక యువతి- జీవులోంచి బయటకి రావడానికి కష్టపడ్తున్నారు. దెబ్బలు తగిలినట్టున్నాయి. మడతలు నలగని దుస్తులు- పట్టణం దొరలు!

"నీ యవ్వ- ఇంకా ప్రాణాలున్నాయి- ఆ కత్తి ఇలాతే..." వీరభద్రుడు తడుముకున్నాడు కత్తి కోసం.

"ఓరీ రాజుగా- నిన్నెవరు రమ్మన్నార్రా? రావద్దని రాశాగా- వచ్చినోడివి వాళ్ళ జీపెందు కెక్కావురా?!"

మద్దిలేటి తేరుకుని బాధగా అడిగాడు.

"అయ్యా! రెండు గంటలున్నా బస్సు రాలేదు. పగలే కదా- ఏమవుతుందిలే అని- వచ్చిన జీప్ ఎక్కాం లిఫ్టు యిస్తానంటే...



"దొరా! ఆగండి..." మద్దిలేటి అరిచాడు.

"అయ్యా!" ఇంకా అరుపు జీపులోంచి..

మద్దిలేటి శిలాప్రతిమ అయిపోయాడు!

"వీరభద్రుడి దొరా- మేం నీ మనుమలమే-చంపద్దు" హీనస్వరంతో బయటకొచ్చి అన్నాడు యువకుడు- ఆమెకు సాయం చేస్తూ, ఆమె ఏడుస్తూ బయటకి వచ్చింది.

"ఎవర్రా వీళ్ళు!? ఆశ్చర్యంగా అడిగాడు వీరభద్రుడు.

"నేను- మద్దిలేటి- చిన్న కొడుకును- పట్టణంలో చదువుకుని- అక్కడే పెళ్ళి చేసుకున్నా! రాజును- ఈమె- రంజని- నా భార్య-" రాజు చెప్పాడు.

"ఓర్నీ! ఎంత మారిపోయావు- పదేళ్ళయింది నిన్ను చూసి... నూకలుండి బతికిపోయావు" వీరభద్రుడు కోరగా చూస్తూ చెప్పాడు- మద్దిలేటి వంక ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఇదేం ఊరు బాబు- అనవసరంగా మద్రాసునుండి వచ్చాం...." ఏడుస్తూంది రంజని.

కాని... వాళ్ళు నారాయణప్ప మనుమలు కారే... ఏదో పొరపాటు జరిగింది..." రాజు తూలి పడిపోతుంటే మద్దిలేటి పట్టుకున్నాడు.

అప్పుడు చూశాడు- అతని తల నుండి నెత్తురు కారుతున్నది. అక్కడక్కడ శరీరం మీద స్పష్టంగా గాయాలు కన్పిస్తున్నాయి. కోడలిక్కూడా బాగా దెబ్బలు తగిలాయి- ఆమె అలానే ఉంది. తనతో నరిపోక సిటీలో సెటిలయిపోయాడు. పెళ్ళి కూడా తనకు చెప్పకుండా చేసుకున్నాడు.

"సార్... జీప్ రెడీ!" డ్రైవర్ చెప్పాడు.

"దొరా! వీళ్ళని ఆసుపత్రిలో చేర్చాలి దొరా!" మద్దిలేటి అన్నాడు ఆదుర్దాగా. "ఎదవలు ఎవరున్నారని

వచ్చారో!"

"అలాగేలే! పోతూ పోతూ - జనరల్ హాస్పిటల్లో వడేసిపోదాం- కోర్టుకు టైమవుతున్నది... ఎక్కండి... వీళ్ళని మధ్యలో కూర్చోబెట్టు..." వీరభద్రుడు... జీపు మొదటి సీటులో కుర్చున్నాడు డ్రైవర్ వక్క.

రాజును- రంజనిని ఎక్కించారు-




మళ్ళీ జీపు బయలు దేరింది- దుమ్ము లేపుకుంటూ.

రోడ్డుకు వక్కగా బడ్డ ఆ జీపు వక్కన రెండు శవాల్ని అలానే కాకులకు గ్రద్దలకు వదిలి- మద్దిలేటి జీపు బయలు దేరింది.

"ఒరేయ్! నేరావద్దన్నా కదరా- ఎందు

# కథ వెనుక కథ

సీమ కథలో కర్నూలు జిలా రచయితలకు స్థానం లభించకపోవడం గురించి చర్చ వచ్చింది ఓ సాయం త్రం. మిత్రుడు శ్రీ బాలకృష్ణగారు ఇంత మంది, పేరుకు, రచయితలున్నారు కర్నూలు జిలాలో కాని — ఒక్క కథ కూడ సీమ కథలకు రాయలేకపోయారు. అవమానం — అని బాగా నిష్ఠూరంగా మాటాడారు.

నాలో రోషం పొడుచుకు వచ్చింది. ఇంటికి రాగానే రాత్రి పదిన్నర నుండి కూర్చుని పన్నెండున్నరలోగా కథ రాసి — కసి కొద్దీ మరునాడు బాలకృష్ణ గార్కి చెప్పాను — రాసి పోటీకి పంపినట్లు.

# స్వపరిచయం

కలం పేరు : వియోగి; అసలు పేరు : కోపలి విజయప్రసాదు; తలిదండ్రులు : సుబ్రమణ్యేశ్వరరావు, విమలాదేవి; పుట్టిన ఊరు : తెనాలి; పెరిగింది : నెలూరు; స్థిరపడింది : కర్నూలు; ఉద్యోగం : ద్రోణాచలంలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు; అన్నం పెట్టింది : జీవితభీమా సంస్థ; సాహితీ బీజం నాటింది : కలం పట్టాలని కోరిక కలిగింది నాన్నగార్ని — మామయ్యగార్ని చూసి; సాహితీ సరువు : విహారి; ప్రచురితమైన కథలు : ముప్పై పైగా — "ప్రియా చిత్రమా" నవల; కృతజ్ఞతలు : రచయితగా నన్ను గుర్తించి ప్రోత్సహించింది ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ సంపాదక వర్గం — తర్వాత స్వాతి బలరామ్‌గారు తదితరులు; ప్రత్యేక కృతజ్ఞతలు : సమిధ కథకు ప్రథమ బహుమతిని యిచ్చి ప్రోత్సహించిన మయూరి సంపాదక వర్గానికి ముఖ్యంగా జె.కిషోర్ గార్కి మరియు న్యాయనిర్ణేతలైన వేంపలి నిరంజన్ రెడ్డి, శ్రీ దాదా హయత్, శ్రీ రాజమోహన్ రావుగారకు. కథలు రాయమని ప్రోత్సహించే శ్రీమతికి. చదువు : వి.ఆర్.కాలేజీ,



నెలూరులో బియస్సీ దాకా — ఆపైన ఓ నాలుగు యమ్మేలు ప్రైవేట్‌గా, గుర్తింపు : రేడియో నాటికలు చాలా ప్రసారం చేసి ప్రోత్సహించారు కడప వారు. కర్నూలు వారు చాలా కథలు ప్రసారం చేశారు. రేడియో శ్రోతలకు విజయప్రసాదుగా చిరపరిచయం.

వియోగి.

విజయప్రసాదు. కె.

## డర్టీ రాహుల్



ఒకసారి షూటింగ్‌లో కరిష్మాకపూర్ చెంపలు పట్టుకుని లాగుతూ డర్టీ జోక్స్ వేయసాగేడు రాహుల్ రాయ్. అందరు చూస్తుండగా అలా చేయడంలో కరిష్మాకి కోపం వచ్చింది. ముందుగా 'వొద్దు' అని అంది. తరువాత లాగి చెంప మీద కొట్టింది.

అంతే! అమ్మాయిల చెంపలు పట్టుకోవాలంటే రాహుల్ కి భయం.

---

గొచ్చావురా!" మద్దిలేటి ఏడుస్తూ అడిగాడు.

"నీకోడలే... గొడవ చేసింది... మీ వాళ్ళకు తెలీకుండా పెళ్ళి చేసుకున్నాం- రెండేళ్ళయింది- నూసొద్దాం... అంటే... ఇలా- ఇలా... బయలుదేరాం-" నీర్సంగా చెప్పాడు.

"ఎంత పని చేశార్రా! మాకు ముందు రాస్తే దొర పకడ్బందీగా ఏర్పాట్లు చేసే వాడు" ఆవేదనతో చెప్పాడు.

తెగినబంధం తెగినట్లుంటే బాగుండేది మద్దిలేటి మనసులో అనుకున్నాడు. ఈ ముఠా తగాదాలు నచ్చక దూరంగా వెళ్ళిపోయాడు కొడుకు.

"ఔన్రా! మనకు రాస్తే బందోబస్తు చేసే వాళ్ళం! చదువుకున్నారన్నమాటేగాని- ఈ కాలం కుర్రాళ్ళకు తెలివిలేదు మద్దిలేటి-" బాధగా అన్నాడు వీరభద్రుడు.

"ఔదొరా! పట్టణంలోనే ఉద్యోగం చేస్తు... హాయిగా ఉన్నాడనుకుంటే- ఇలా వచ్చి..." ఏడ్చాడు మద్దిలేటి.

"అయ్యా! నిన్ను - అమ్మని తీసుకపోదామని వచ్చానే! ఈ ఊరు విడిచి అందరం వెళ్ళిపోదాం-" రాజు నీర్సంగా చెప్పాడు తన మనసులోని మాట.

"ఏందిరోయ్! ఈ దొరని విడిచి పోవడమే! ఆ యములాడు తీసుకు పోవలసిందే- అప్పటి దాకా చావైనా బ్రతుకైనా- మాతోటే!" సంభ్రమంగా నవ్వుతూ అన్నాడు వీరభద్రుడు. దాంలో హెచ్చరిక ఉంది- అది మద్దిలేటికి అర్థం అయింది.

"అవున్రా! ఈ శరీరం పెరిగింది దొరకోసం! వాళ్ళ ఉప్పు తిని బ్రతికాను- నా చివరి నెత్తుటి బొట్టు వారి కోసం కర్చు చేస్తాను" మద్దిలేటి చెప్పాడు.

"దొరా... ఎనకాలేదో జీపు వస్తున్నది" సాంబు హెచ్చరించాడు.

"నాయాల్ది! నారాయణప్ప మనుషులు వదిలేట్లులేరు- ఇయ్యాల- ఆళ్ళో మనమో తేలాలి" శివయ్య పౌరుషంగా అన్నాడు- వెనకాల గన్ పొజిషన్‌లో పట్టుకొని.

వీరభద్రుడు ఆలోచనలో పడ్డాడు.

మద్దిలేటికి కంగారు పెరిగింది. ఇటు చూస్తే కొడుకుకోడలు పరిస్థితి బాగాలేదు. వీలైనంత తొందరగా కర్నూలు టౌన్ చేరుకోవాలి. ఇంకా పదికిలో మీటర్ల పైన ఉంది. వెనకాల ఫాలో అవుతున్నది... నారాయణప్ప మనుష్యులైతే... గట్టి పోరాటం తప్పదు.

"ఏం మద్దిలేటి ఆలోచిస్తున్నావు?" వీరభద్రుడు అన్నాడు.

"చూస్తూ ఉంటే... ఆదినారాయణ గ్యాంగు వస్తున్నట్లుంది- ఆ తుపాకులు - చూస్తున్నావుగా దొరా!" మద్దిలేటి అన్నాడు... తీక్షణంగా చూస్తూ. "ఇంకా దూరంగా కూడా ఏవో వస్తున్నయ్యి."

'రేయ్ జీప్ వేగం పెంచరా- వాళ్ళకి దొరక్కూడదు" వీరభద్రుడు డ్రైవర్ భుజం తట్టాడు. "కర్నూలు వెళ్ళి మనోళ్ళని కూడగట్టుకోవాలి."

జీప్ వేగం పెరిగింది... డైభై- ఎనభై- తొంభై.... బాణంలాగా గాలిని చీర్చుకుని పోతున్నది... బండి షేక్ అయిపోతున్నది. గుంటల్లో పడిలేచినప్పుడల్లా ఎగెరిగెరి పడ్తున్నారు జీపులోని వాళ్ళు.

రాజు- రంజని... ఆ బాధలకు తట్టుకోలేక పోతున్నారు... అసలే దెబ్బ బాధలు- దానికి తోడు జీపు మోతలు. హైవేలో- ఎదురుగా లారీలు- బస్సులు వస్తున్నాయి- హారన్ బొయ్ మని కొట్టాడు డ్రైవర్.

వేగం ఏ మాత్రం తగ్గించకుండా- హారన్ కొట్టుకుంటూ సర్రున పోనిచ్చి- పక్కకి కోశాడు జీప్‌ని.

బంపర్ రోడ్డు మీదున్న రాళ్ళమీంచి పెద్ద శబ్దం చేసుకుంటూ పోతున్నది జీపు.

తాత్కాలికంగా వెనకనున్న జీప్ కన్పించడం లేదు. లారీలు అడ్డమొస్తున్నాయి. ఆర్టీసీ

బస్సులు దూసుకుపోతున్నాయి. ఇంతలో ఏదో బస్సు మీదకొచ్చేసింది సర్రున- డ్రైవర్ మంచి ఎక్స్‌పర్ట్ కాబట్టి ఎంట్రుకవాసిలో ప్రమాదం తప్పిపోతున్నది-పోయింది.

వీరభద్రుడు తల వెనక్కి తిప్పి చూశాడు. జీపు దూరంగా చాలా దూరంగా కన్పిస్తున్నది- ఆ వెనుక కలవడ్డంలేదు.

"ఏరా! ఈరోజు మనకు మూడిందా?" అధైర్యంగా అడిగాడు వీరభద్రుడు. "వాళ్ళకు మెసేజ్ ఎలా వెళ్ళిందిరా!"

"దొరా! ఈ మద్దిలేటి బతికున్నంత కాలం ఏం భయంలేదు- వాళ్ళని లేపెయ్యనూ-" రోషంగా అన్నాడు.

"ఏం చేస్తావు?" ఆ గొంతులో భీతి-

"దొరా! అక్కడ బస్సు ఆగి ఉంది గదా- ఆ పక్కన ఓ క్షణం జీపు స్లో చేయించు దొరా- నేను బస్సు ఎక్కి వాళ్ళని..." అంటూ జీపు ఎనక్కి వెళ్ళాడు.

ఓ ఎర్రబస్సు ఆగి ఉంది. జీపు దాన్ని ఓవర్ టేక్ చేస్తున్నట్లు పోయి- ఓ క్షణం ఆగీ ఆగనట్లు ఆగింది. మద్దిలేటి జీపులోంచి దూకాడు. బస్సు బయల్దేరేట్టుంది. దూకడంలో పట్టుతప్పి పడబోయాడు రోడ్డు మీద.

నిలదొక్కుకున్నాడు- బస్సు బయలుదేరింది. మద్దిలేటి పరిగెత్తాడు- కాని బస్సు వేగం పెరుగుతున్నది... డోర్ అందుకోలేకపోతున్నాడు... అరిచినా బస్సు ఆగలేదు.

ఇంతలో-

ఎదురుగా లారీ... దూసుకొచ్చింది.

బస్సు కొంచెం స్లో అయింది...

మద్దిలేటి... బస్సు వెనుకనున్న ఇనుపనిచ్చెన పట్టుకున్నాడు... చక చక టాపు దగ్గరికి వచ్చి తలెత్తి చూశాడు.

ఆ జీపు దగ్గరవుతున్నది.

సందేహం లేదు-

నారాయణప్ప మనుమలే.... పన్నెండు మంది పైనే ఉన్నట్లున్నారు కిక్కిరిసి...

అరే- ఒకటి కాదు... వెనకాల రెండు జీపులు- దొరకు మూడింది ఈ రోజు... వీరభద్రుడికి నూకలు చెల్లాయి.

ఎలా... ఎలా...

ఆ జీపుకేం కాకూడదు. దొరకేం కాకూడదు.

దొరతోబాటున్న తన రాజుకేం కాకూడదు...

ఎంత చెడ్డా తన కోడలు రంజనికేం కాకూడదు.

జీపు దగ్గరికి వచ్చేసింది.

క్షణంలో... బస్సును క్రాస్ చేసి వెళ్ళబోతున్నది! మెరుపు వేగంతో బాంబును ఆ జీపులోకి విసిరాడు మద్దిలేటి. అతని గరి ఇంతవరకు తప్పలేదు.

పెద్ద విస్ఫోటనంతో బాంబు పేలింది.

జీపు తుక్కయింది. జీపులోని మనుషులు శవాలయ్యారు. అందరూ అల్లంత ఎత్తు ఎగిరి మాంస ఖండాలుగా పడ్డారు.

వెనకనే వస్తున్న రెండో జీపు ఈ హఠాత్ పరిణామానికి బిత్తరబోయి- ఆగబోయింది.

కాని మద్దిలేటి... ఇంకో బాంబును ఆ జీపుమీద కూడా వేశాడు... ఈసారి బస్సు గుంటలో పడ్డంతో అతని గురి తప్పింది- అతని పట్టు తప్పి కిందపడ్డాడు.

ఆ జీపు బాంబు దెబ్బకు పల్టీలు కొట్టి పొలాల్లో పడిపోయింది. బస్సు ఆగకుండా వెళ్ళిపోయింది. బాంబుల సీమలో ఎప్పుడు బస్సు ఆపకూడదు తెల్సు డ్రైవర్‌కు.

రోడ్డు మీద పడ్డ మద్దిలేటి దొర్లుదామనుకున్నాడు. కాలు కలుక్కుమంది... ఫ్రాక్చర్- పాక్కుంటూ చెట్టుకెళ్ళాడు.

అప్పటికే మూడో జీప్ ఎలర్ట్ అయింది.

మద్దిలేటి రివాల్వర్ తీసి కాల్చబోయాడు.

ఆ జీప్‌లోంచి రైఫిల్సు నిప్పులు కక్కాయి. తప్పుకున్నాడు. ఎంత మర్రి చెట్టయినా ఎంతకని తట్టుకోగలదు. రెండో జీపులోంచి బ్రతికి బయటపడ్డవాళ్ళు తుపాకుల్ని కాల్చసాగారు.

మద్దిలేటి... ఆఖరి బాంబ్‌తీసి మూడో జీపున్నవైపు విసిరాడు... జీపు మీద పడి పేలింది... కాని మనుషులు తప్పుకున్నారు- ఛీ! గురి తప్పింది.

అట్నించి బాంబ్ వచ్చి చెట్టు పక్కన పేలింది. అంతే... మద్దిలేటి... కాళ్ళు , చేతులు అతని స్వాధీనంలో లేవు... వ్రేలాడిపోతున్నాయి. మొండెంలోంచి ప్రాణం పోతున్నది.

తమ జీపు కన్పిస్తుందేమోనని చూశాడు. ఎక్కడా లేదు. సురక్షితంగా వెళ్ళిపోయినట్లుంది.

ఫ్యాక్షన్‌లో పుట్టి ఫ్యాక్షన్‌లో చస్తున్నాడు తాను. ఏ పాపం ఎరుగని తన కొడుకు కోడలికి తన పాపం అంటుకుంది- చావుబతుకుల్లో ఉన్నారు... దేవుడా! వాళ్ళని బతికించు... గుడ్లు తేలేశాడు- ఎందుకొచ్చిన ముఠాతగాదాలు? ఎవరు ఎవర్ని చంపుతున్నారు? చంపుకొంటున్నారు? శాంతి లేదా తమ బతుకులకు. విశ్రాంతి లేదా ఈ ముఠా కక్షలకు... తెరుచుకునున్న కళ్ళు ప్రశ్నిస్తున్నాయి.

## అనితా చెల్లెలి కథ



పాకిస్తాన్ నటి అనితా అయూబ్ చెల్లెలు అంబర్ అయూబ్ వ్యభిచరిస్తూ పట్టుబడిందని పాకిస్తాన్ (కరాచీ)లోని 'జీగ్ పత్రిక' 13 నవంబర్‌లో ఒక వార్తని ప్రచురించింది.

ఒక ఇంట్లో అంబర్ అయూబ్‌తో పాటు కొందరు కాల్ గర్ల్స్, మోడల్ గర్ల్స్ కూడా పట్టుబడ్డారు.

అంబర్ అయూబ్ పాకిస్తాన్ టి.వి. డ్రామాల్లో, అడ్వర్‌టైజ్ మెంట్స్‌లోను నటిస్తోంది.

